## ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు స్థల పరిశీలన



బస్వాపూర్ శివారులో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

పుల్కల్, అక్టోబర్ 11 : ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మించేందుకు శుక్రవారం మండలం లోని బస్వాపూర్ శివారులో 417 సర్వే నంబర్‌ను అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం అన్ని నియోజక వర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్స్ కాంప్లెక్స్‌ను నిర్మించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. నూతన కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులను ప్రారంభించిన అనంతరం ఇక్కడే సమావేశం ఏర్పాటు చేసే అవకాశం ఉన్నందున సమావేశానికి అనువైన స్థలాన్ని చూడాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. వెంట సర్వేయర్ సునీత, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# పరిశ్రమల్లో ఆయుధ పూజలు

జిన్నారం/పటాన్‌చెరు, అక్టోబర్ 11 : పటాన్‌చెరు నియోజకవర్గంలోని పటాన్‌చెరు, ఇస్నాపూర్, పాశమైలారం, జిన్నారం మండలం లోని బొల్లారం, ఖాజీపల్లి, గడ్డపోతారం, గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి, అన్నారంలోని పరిశ్రమల్లో శుక్రవారం విజయ దశమి, దుర్గామాత పూజలు పరిశ్రమ యాజమాన్యాలు, ప్రతినిధులు, కార్మికులు నిర్వహించారు. పరిశ్రమల్లో యంత్రాలకు, వాహనాలకు పూజలు చేశారు. పరిశ్రమల గేట్లను పూలతో అలంకరించారు. పండుగ సందర్భంగా కార్మికులకు స్వీటు బాక్సులు పంపిణీ చేశారు. పలు పరిశ్రమలు కార్మికుల కోసం విందును ఏర్పాటు చేశాయి. దసరా సందర్భంగా కొన్ని పరిశ్రమలు మాత్రమే కార్మికులకు బోనస్‌లు చెల్లించాయి. మరికొన్ని పరిశ్రమలు కార్మికులకు బోనస్‌లు చెల్లించలేదు. పండుగ సందర్భంగా కార్మికులకు బోనస్‌లు చెల్లించకపోవడంతో వారిలో నిరాశ నెలకొన్నది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని పరిశ్రమలు కార్మికులు బోనస్‌లు చెల్లించాయని బీఆర్ఎస్ కార్మిక నాయకులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కొన్ని పరిశ్రమలు మాత్రమే బోనస్ చెల్లించి మిగతా పరిశ్రమలు కార్మికుల కుటుంబాల్లో సంతోషం లేకుండా చేశాయన్నారు. గ్రామాల్లో దసరా వేడుకలకు ఆలయాలు, గ్రామాలు ముస్తాబయ్యాయి.



భెల్‌లో ఆయుధ పూజలో పాల్గొన్న కార్మికులు

**రామచంద్రాపురంలో..**

రామచంద్రాపురం, అక్టోబర్ 11: బీహెచ్ఈఎల్ పరిశ్రమ(భెల్)లో ఆయుధ పూజలు ఘనంగా జరిగాయి. విజయదశమిని పురస్కరించుకొని శుక్రవారం భెల్ పరిశ్రమలో ఆయుధ పూజ చేశారు. భెల్ ఈడీ కేబీ. రాజా ఆయుధ పూజలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీర్వాదంతో పరిశ్రమ మరింత అభివృద్ధి చెందాలని, కార్మికులు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భెల్ ఉద్యోగులకు, కార్మికులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. జీఎంహెచ్ఆర్ శ్రీనివాసరావు, జీఎంలు, ఏజీఎంలు తదితరులు పాల్గొన్నారు.



గడ్డపోతారంలో గేటును పూలతో అలంకరించిన ఓ పరిశ్రమ

## కార్మికులకు దుస్తులు పంపిణీ



కార్మికులకు దుస్తులను అందజేస్తున్న ఎమ్మార్వో ఈశ్వరి రాణి

చౌటకూర్, అక్టోబర్ 11 : దసరా పండుగ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రమైన చౌటకూర్ గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కార్మికులకు తహసీల్దార్ ఈశ్వరి రాణి దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీప్ గౌడ్, కారోబార్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, ఆర్డీవో

సిర్గాపూర్, అక్టోబర్ 11 : నారాయణఖేడ్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు కావడంతో శుక్రవారం ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, ఖేడ్ ఆర్డీవో అశోక చక్రవర్తి, సిర్గాపూర్ తహశీల్దార్ ఉమా శంకర్ తదితర అధికారుల బృందం సిర్గాపూర్ మండలం వాసర్ శివారులో స్థలాన్ని పరిశీలించారు. వాసర్ రెవెన్యూ శివారులోని 12 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ స్థలాన్ని వారు పరిశీలించి, సర్వే జరిపారు. ఆర్అండ్‌బీ అధికారులు, సర్వేయర్లు, గిర్దావర్, నాయకులు పాల్గొన్నారు.



వాసర్ శివారులో అధికారులతో కలిసి స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే, ఆర్డీవో

## విద్యార్థికి మాజీ ఎమ్మెల్యే అభినందన

సిర్గాపూర్, అక్టోబర్ 11 : మండలంలోని అంతర్గాం గ్రామానికి చెందిన రాజశేఖర్‌రెడ్డి అనే విద్యార్థి ఎంబీబీఎస్ సీటు సాధించాడు. శుక్రవారం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి ఆవిద్యార్థిని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు విఠల్‌రెడ్డి, గంగారం పటేల్, తదితరులు పాల్గొన్నారు.



అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత**

కల్హేర్, అక్టోబర్ 11: నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన ఖాజా మొహిద్‌కు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ. 60వేల చెక్కును శుక్రవారం మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. మాజీ వైస్ ఎంపీపీ సాయిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జగదీశ్వరచారి, మాజీ ఉప సర్పంచ్ రాంచందర్‌పటేల్ ఉన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో దసరా వేడుకలు

కంగ్టి, అక్టోబర్ 11 : మండల కేంద్రమైన కంగ్టిలో శుక్రవారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా విజయదశమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు స్థానిక బసవేశ్వర చౌక్ నుంచి స్థానిక రామమందిరం వరకు పథసంచాలన్ చేశారు. అనంతరం స్థానిక రామమందిరంలో ఆయుధపూజ నిర్వహించి వేడుకలు ప్రారంభించారు. అనంతరం సంగారెడ్డి జిల్లా విభాగ్ అధికారి అంబరీశ్ మాట్లాడుతూ దేశంలో హిందువులను సంఘటితం చేసి, సజ్జన శక్తిని పెంచే పనిని ఆర్ఎస్ఎస్ గత వందేండ్లుగా చేస్తుందని వెల్లడించారు. ధర్మ పరిరక్షణ కోసం ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఎళ్లవేళలో ముందుంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మశ్చేంద్రనాథ్ మహరాజ్, చైతన్యమహరాజ్, ఎస్సై విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



కంగ్టిలో పథసంచాలన్ చేస్తున్న ఆర్ఎస్ఎస్ బాధ్యులు

## దేశహితమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

జహీరాబాద్, అక్టోబర్ 11 : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) దేశ హితం కోసమే పనిచేస్తుందని ఆర్ఎస్ఎస్ సహ ప్రాంత ప్రచారక్ కల్పగూరు ప్రభు కుమార్ జీ అన్నారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని పద్మశాలీ కల్యాణ మండపంలో విజయదశమి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ సమాజాన్ని జా గృతం చేయడానికి, హిందువుల్లో సంఘటిత శక్తిని పెంపొందించేందుకు ప్రతి స్వయం సేవకుడు నిరంతరం కృషి చేయాలన్నారు. జహీరాబాద్ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా అర్ఎస్ఎస్ సంఘ్ సేవకులు కలిసి పథసంచలన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీపాటిల్, ఆర్ఎస్ఎస్ నగర సహ సంఘచాలక్ డాక్టర్ సురేశ్ కులకర్ణి, ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ నవల్ కిశోర్ శారద, నగర కార్య సహ మహేశ్, జిల్లా ప్రచార ప్రముఖ్ శ్రీనివాస్, తమస్ జిల్లా అధ్యక్షుడు దత్తాత్రి, వివిధ ప్రాంతాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్ఎస్ఎస్ సహ ప్రాంత ప్రచారక్ కల్పగూరు ప్రభుకుమార్ జీ



జహీరాబాద్‌లో హాజరైన ఆర్ఎస్ఎస్ సేవకులు, హిందు సంస్థల ప్రతినిధులు

# కొనుగోళ్ల కోలాహలం

జహీరాబాద్, అక్టోబర్ 11 : జహీరాబాద్ పట్టణంలో దసరా సందడి నెలకొంది. పట్టణంలో దుస్తులు, కిరాణా షాపులు, షాపింగ్ మాల్స్, మార్కెట్లు కొనుగోళుదారులతో కిటకిటలాడుతున్నాయి. పట్టణంలోని షాపుల్లో డ్రెస్సులు, పండుగ సామాన్లు కొనుగోలు చేస్తూ జనం బిజీబిజీగా ఉన్నారు. పండుగకు స్వగ్రామాలకు తరలివచ్చే, ఇతర ఊర్లకు వెళ్లే ప్రయాణికులతో బస్టాండ్లు కిక్కిరిసి పోయాయి. హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే జహీరాబాద్ పట్టణంలోని ప్రముఖ వస్త్రాల వ్యాపార సంస్థలతో పాటు షాపింగ్ మాల్స్‌ను నెలకొల్పడంతో నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని ప్రజలు, పిల్లాపాపాలతో తరలివచ్చి నూతన దుస్తులను కొనుగోళ్లు చేశారు. కొనుగోలుదారుల తో దుకాణాలన్నీ కిక్కిరిపోయాయి. జహీరాబాద్ పట్టణంలో రద్దీ పెరిగిపోవడంతో వాహనచోదకులు, ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. శనివారం విజయదశమి కావడంతో పట్టణంలో ఏక్కడ చూసినా జోరుగాక్రయ, విక్రయాలు జరుగుతున్నాయి.



జహీరాబాద్ పట్టణంలో జనాలతో కిక్కిరిసిపోయిన హనుమాన్ మందిరం రోడ్డు

## పారిశుధ్య కార్మికులకు దసరా బోనస్

గుమ్మడిదల,అక్టోబర్11: దసరాను పురస్కరించుకుని మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ పంచాయతీ పారిశుధ్య కార్మికులుకు దసరాబోనస్ అందజేశారు. గుమ్మడిదల పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న 15 మంది పంచాయతీ ఉద్యోగులతో పాటు కార్మికులకు మాజీ సర్పంచ్ ఇందెల సురేందర్‌రెడ్డి దసరా బోనస్ సందర్భంగా రూ.1500 చొప్పున 15 మందికి అందజేశారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థికసాయం

సదాశివపేట, అక్టోబర్ 11 : దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలోని కాళికామాత అమ్మవారిని సీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యుల కోరిక మేరకు సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ. 21వేలు ఆర్థిక సాయం అందజేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సిద్దన్న, మాజీ ఎంపీటీసీ ఒగ్గ శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు కొమురయ్య, ఆత్మకమిటీ డైరెక్టర్ మల్లేశం, భిక్షపతి, సందీప్‌గౌడ్, ఎం.ప్రకాశ్, వి.కృష్ణ, అరుణ్‌యాదవ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వృత్తి విద్యతో మంచి కెరీర్

బొల్లారం,అక్టోబర్ 11: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యతో పాటు వృత్తివిద్య ఎంతోఅవసరమని బొల్లా రం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి అన్నా రు. శుక్రవారం ఆదర్శ కళాశాలలో ఒకేషనల్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న 14 మంది విద్యార్థులు మార్కెటింగ్ రిటైల్ రంగం లో పదిరోజుల క్షేత్రస్థాయి వృత్తి విద్యపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు శిక్షకురాలు సమీరాఖాన్ ఆధ్వర్యంలో ఆయా వ్యాపార సంస్థలను సం దర్శించి అవగాహన కల్పించారు. విద్యార్థులు వృత్యాంతర శిక్షణ కార్యాక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



గుమ్మడిదల: మహంకాళీదేవి అలంకరణలో భద్రకాళీదేవి



సంగారెడ్డి కలెక్టరేట్ : ఈశ్వరపురంలో దుర్గా భవానీ మాతకు పూజలు చేస్తున్న అర్చకుడు

## ఘనంగా పూజలు



ఆర్సీపురం మల్లికార్జుననగర్‌లో మహిషాసురమర్ధిని అవతారంలో అమ్మవారు



రామచంద్రాపురం : భెల్‌లో దుర్గామాత ఆలయంలో పూజలందుకుంటున్న అమ్మవారు



రాయికోడ్ ముమ్మాదేవి ఆలయంలో పూజలందుకుంటున్న అమ్మవారు



బొల్లారంలో మహిషాసురమర్ధిని అవతారంలో దర్శనమిస్తున్న అమ్మవారు



కల్హేర్ : కృష్ణాపూర్‌లో దుర్గామాతకు పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



ఝరాసంగం : కేతకీ ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు
















| S.No. | Months | Per Month | Chit Value | Maximum | ADM Fees |
|---|---|---|---|---|---|
| 1 | 30 | 10,000 | 3,00,000 | 30% | 300 |
| 2 | 40 | 12,500 | 5,00,000 | 35% | 300 |
| 3 | 40 | 25,000 | 10,00,000 | 35% | 300 |
| 4 | 30 | 40,000 | 12,00,000 | 30% | 300 |
| 5 | 40 | 62,500 | 25,00,000 | 35% | 300 |
| 6 | 40 | 1,25,000 | 50,00,000 | 35% | 300 |















